




# నేటి దిక్సూచి

www.netidiksuchi.com

తెలుగు దినపత్రిక

TGTEL/25/A3190








ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :126 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ బుధవారం- 26 - ఆగస్టు - 2026


## భారత్‌లో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు
## 98% కేసులకు వైరస్ రకమే కారణం



- దేశంలో 98 శాతం శ్వాసకోశ వ్యాధులకు కారణం హెచ్ 1ఎన్ 1 వైరస్ - ఐసీఎంఆర్ డెరెక్టర్ జనరల్ వెల్లడి
- భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్

ఢిల్లి : భారతదేశంలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శ్వాసకోశ వ్యాధులకు హెచ్ 1ఎన్ 1 వైరస్ రకమే ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్ మంగళవారం వెల్లడించారు. తాము పరీక్షించిన ఇన్ ఫ్లూయెంజా-ఏ కేసుల్లో దాదాపు 98 శాతం ఈ వైరస్ రకానికే చెందినవని ఆయన తెలిపారు. వైరస్ ల వ్యాప్తిని ఎప్పటికప్పుడు కనిపెట్టేందుకు, భారతదేశం

## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్
## ప్రతి భారతీయుడు గర్వపడాలి

- 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు



ఢిల్లి : దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను మిగతా..2లో

## దేశీయ సంస్థలకే DRDO క్షిపణి టెక్నాలజీ'
## రాజ్ నాథ్ సింగ్ కీలక నిర్ణయం

- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



ఢిల్లి : రక్షణ రంగంలో స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అభివృద్ధి చేసిన అన్ని సంప్రదాయ క్షిపణి వ్యవస్థల సాంకేతికతను భారతీయ పరిశ్రమలకు బదిలీ చేసేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆమోదం తెలిపారు. దేశీయ సంస్థలు ఈ సాంకేతికతలను ఉపయోగించి భారత్‌లోనే క్షిపణులను తయారు చేసుకునేందుకు మార్గం సుగమమైంది. రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించిన వివరాల ప్రకారం, డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని అర్హత కలిగిన భారతీయ సంస్థలకు మిగతా..2లో

## వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి



- రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు.
- వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.

హైదరాబాద్, ఆగస్టు 25 : రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు.

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి..
# సీఎం రేవంత్ ఆదేశాలు

- మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
- ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు.




హైదరాబాద్, ఆగస్టు 25: మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహా రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదు..
## విదేశీ విద్యంటే నమ్మేదెలా



- కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని ప్రశ్నించారు.

హైదరాబాద్, ఆగస్టు 25: కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను మిగతా..2లో

## రాయలసీమకు సుజ్లాన్ భరోసా.. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన




- రాయదుర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- రూ.10,000 కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- ప్రాజెక్టు ద్వారా 4,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా కొత్త బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్ ప్రారంభం
- అనంత, ఉరవకొండ, కల్యాణదుర్గం నియోజకవర్గాల్లో ప్రాజెక్టుల ఏర్పాటు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగం కొత్త ఊపు అందుకుంది. పవన విద్యుత్ రంగంలో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రఖ్యాత సుజ్లాన్ సంస్థ రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్న విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, మిగతా..2లో

## యూఎస్ పర్యటనపై సీఎం రేవంత్ క్లారిటీ ఇవ్వాలి



- అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.
- రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను
- కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 25: అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మంగళవారం న్యూఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ మిగతా..2లో

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే
## వైసీపీదే విజయం



- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయమని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య

## 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న
# వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం..

- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా

### చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్



అమరావతి : ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మిగతా..2లో

## గ్రేట్ గ్రీన్ వాల్‌లో తాటి వనాలు
## 55 లక్షల గింజలు నాటడమే లక్ష్యం



- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్లలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యమన్న డిప్యూటీ సీఎం పవన్
- గ్రేట్ గ్రీన్ వాల్ పై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటన

అమరావతి : సుదీర్ఘ తీర ప్రాంతాలకు సహజ రక్షణ కవచం కోసం చేపట్టిన గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో భాగంగా తాటి వనాలు పెంచే ప్రక్రియ మొదలైందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో 55 లక్షల తాటి గింజలను నాటుతున్నట్లు చెప్పారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో లక్షా 65 వేల తాటి

మొదటి పేజీ తరువాయి

## గ్రేట్ గ్రీన్ వాల్‌లో తాటి వనాలు 55 లక్షల గింజలు నాటడమే లక్ష్యం

ప్రకృతి విపత్తుల సమయంలో తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పిస్తాయన్నారు. బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు పని చేస్తాయని అన్నారు. తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంచడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుందని వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ అడవులకు, రెండో అంచె తాటి వనాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు పవన్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం: ప్రకృతి విపత్తుల నుంచి తీర ప్రాంతాన్ని రక్షించడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అటవీ శాఖ "గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మహా హరిత కుడ్యం)" ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం తీరప్రాంతం పొడవునా 5 కిలోమీటర్ల వెడల్పుతో పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. దీన్ని తీరానికి బయోషీల్డ్‌గా (జీవ రక్షణ కవచం) తీర్చిదిద్దనుంది. మొత్తం 3 జోన్లతో గ్రేట్ గ్రీన్ వాల్‌ను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కార్యాచరణ మొదలైంది. తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజలు తరచూ తుపానులు, సునామీలు, వరదలు, సముద్రమట్టం పెరుగుదల, తీరప్రాంత కోత ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా-గోదావరి డెల్టాల్లోకి ఉప్పు నీరు చొచ్చుకుపోకుండా కాపాడే సహజ రక్షణ కవచాలైన నదీ ముఖద్వారాల పరిసర ప్రాంతాల్లో సముద్రపు కోత తీవ్రంగా ఉంది. దీని వల్ల భూమిని కోల్పోతున్నాం. పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. వరదలు పెరుగుతున్నాయి. తుపానులు, వరదల వల్ల పంటలు, పశు సంపదతో పాటు మత్స్యకార మౌలిక వసతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కలుషిత నీరు, క్షీణిస్తున్న వ్యవసాయ భూములు ఆహార సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఈ తరహా సహజ విపత్తుల నుంచి రక్షించేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రేట్ గ్రీన్ వాల్‌ను పూర్తి చేసి దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదు.. విదేశీ విద్యంటే నమ్మేదెలా

బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటి? ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. హామీలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్- ప్రతి భారతీయుడు గర్వపడాలి

పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.

పదేళ్లలో భారీ వృద్ధి

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.

11 దేశాల్లో సేవలు

భారత్‌లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.

జులైలోనే రూ.29.87 లక్షల కోట్ల లావాదేవీలు

యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్‌వర్క్‌లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్‌టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్‌టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

కొత్త ఫీచర్లతో మరింత సులభంగా

వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు యూపీఐలో కొత్త ఫీచర్లను కూడా ప్రవేశపెడుతున్నారు. 2025లో ఆన్-డివైస్ అథెంటికేషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీని ద్వారా స్మార్ట్‌ఫోన్‌లోని వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ వంటి సదుపాయాలను ఉపయోగించి యూపీఐ చెల్లింపులను ఆమోదించవచ్చు. అదే విధంగా ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్ ద్వారా యూపీఐ పిన్ ఏర్పాటు ప్రక్రియను మరింత సులభతరం చేశారు. ముఖ్యంగా తొలిసారి యూపీఐని ఉపయోగించే వారు, సీనియర్ సిటిజన్లు, కార్డులు సులభంగా అందుబాటులో లేని వారికి ఈ సదుపాయం ఉపయోగపడనుంది.

## యూఎస్ పర్యటనపై సీఎం రేవంత్ క్లారిటీ ఇవ్వాలి

తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## రాయలసీమకు సుజ్లాన్ భరోసా.. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన

పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్లు మండలం, హులికెర గ్రామం వద్ద ఈ భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. మొత్తం 1,325 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ఈ పవన విద్యుత్ ప్రాజెక్టులను రాయదుర్గం, ఉరవకొండ, కల్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సుజ్లాన్ సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎస్144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్'ను కూడా మంత్రి లోకేశ్ అధికారికంగా ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రాజెక్టుకు సంబంధించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో ఉన్న సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించి, అక్కడి విండ్ టర్బైన్‌పై తన సంతకం చేశారు. ఈ సందర్భంగా సుజ్లాన్ ప్రతినిధులు ప్రాజెక్టు విశేషాలను మంత్రికి వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 1,700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో అతిపెద్ద విండ్ భాగస్వామిగా ఉన్న సుజ్లాన్, తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా మరో 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పవన విద్యుత్ ఉత్పత్తిలో ఏపీని కీలక కేంద్రంగా మార్చేందుకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కీలక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ,

## 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్

మొదటి పేజీ తరువాయి

తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు.




ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు. ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

మొదటి పేజీ తరువాయి

అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు. పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను



ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.

### ప్రతి మొక్కను సంరక్షించాలి..

మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని



అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.

### చీవీమీ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలి..

పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చీవీమీ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశించారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

### ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

## దేశీయ సంస్థలకే DRDO క్షిపణి టెక్నాలజీ'- రాజ్ నాథ్ సింగ్ కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

బదిలీ చేయనున్నారు. ఇందుకోసం అవసరమైన అర్హతలు, ధ్రువీకరణలు, నియంత్రణ సంస్థల నిబంధనలను కంపెనీలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ద్వారా డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన క్షిపణి సాంకేతికతలు కేవలం ప్రభుత్వ రంగ సంస్థలకే పరిమితం కాకుండా, అర్హత ఉన్న దేశీయ పరిశ్రమలు కూడా వాటిని ఉత్పత్తిలోకి తీసుకురావడానికి అవకాశం లభిస్తుంది.

### ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

రక్షణ తయారీలో దేశీయ సామర్థ్యాలను పెంచడం, విదేశీ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో డీఆర్‌డీఓ టెక్నాలజీని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం కీలక అడుగుగా రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. దేశ రక్షణ అవసరాలను దేశీయంగా తీర్చుకోవడంతో పాటు, భారతీయ సంస్థలకు అత్యాధుని రక్షణ సాంకేతికతలపై పనిచేసే అవకాశం కల్పించడం ద్వారా రక్షణ తయారీ రంగం మరింత విస్తరించనుంది. దీర్ఘకాలంలో దేశీయ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

### హైపర్‌సోనిక్ ఆయుధాలపైనా దృష్టి

ఇప్పటికే భారత్ స్వదేశీ హైపర్‌సోనిక్ ఆయుధాల అభివృద్ధిలో ముందడుగు వేస్తోంది. హైపర్‌సోనిక్ గ్లైడ్, క్రూయిజ్ క్షిపణి సాంకేతికతలపై డీఆర్ డీఓ పరిశోధనలు కొనసాగిస్తోంది. అత్యంత వేగంతో ప్రయాణించే ఈ తరహా ఆయుధ వ్యవస్థలు భవిష్యత్తు రక్షణ అవసరాల్లో కీలకంగా మారనున్నాయి. ఇలాంటి అధునాతన సాంకేతికతలపై దేశీయంగా పరిశోధన, అభివృద్ధి సామర్థ్యాలను పెంచుకోవడం ద్వారా రక్షణ రంగంలో భారత్ వ్యూహాత్మకంగా మరింత బలోపేతం కావాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీని దేశీయ పరిశ్రమలకు బదిలీ చేయాలని నిర్ణయించింది. రక్షణ రంగంలో పరిశోధన, అభివృద్ధి నుంచి భారీ స్థాయి ఉత్పత్తి వరకు దేశీయ సంస్థల భాగస్వామ్యాన్ని పెంచే ప్రయత్నాల్లో ఇది మరో ముందడుగుగా నిలవనుంది.

### 12 ఏళ్లలో నాలుగు రెట్లు పెరిగిన రక్షణ ఉత్పత్తి

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా దేశ రక్షణ తయారీ సామర్థ్యాన్ని ప్రస్తావించారు. గత 12 ఏళ్లలో దేశ రక్షణ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. దేశీయ రక్షణ పరిశ్రమ విస్తరిస్తోందని, తయారీ సామర్థ్యాలను మరింత పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రక్షణ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 15.6 శాతం పెరిగింది. 2020-21లో రూ.84,643 కోట్లుగా ఉన్న రక్షణ ఉత్పత్తి విలువ 2024-25 నాటికి గణనీయంగా పెరిగింది. 2013-14తో పోలిస్తే స్వదేశీ రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగినట్లు ప్రభుత్వం వెల్లడించింది.



### రికార్డు స్థాయిలో ఎగుమతులు

భారత్ రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ కొత్త రికార్డులు నమోదు చేస్తోంది. 2025- 26 ఆర్థిక సంవత్సరంలో భారత్ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38.424 కోట్లకు చేరాయి. ప్రస్తుతం 80కు పైగా దేశాలకు భారత్ రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్య సాధనలో దేశీయ పరిశ్రమల పాత్ర కీలకం కానుంది. ఇక భారత రక్షణ పారిశ్రామిక వ్యవస్థలో ప్రైవేటు రంగం కూడా కీలక భాగస్వామిగా మారుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం రక్షణ ఉత్పత్తిలో ప్రైవేటు రంగం వాటా సుమారు 24 శాతంగా ఉంది. రక్షణ ప్రభుత్వం రంగం సంస్థలు, ఇతర ప్రభుత్వ రంగం సంస్థలు కలిపి దాదాపు 76 శాతం ఉత్పత్తిని అందించాయి.

## భారత్‌లో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు- 98% కేసులకు వైరస్ రకమే కారణం

మొదటి పేజీ తరువాయి

ఒక బహుళ అంచెల, రియల్ టైమ్ వ్యాధి నిఘా నెట్ వర్క్ ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఈ నిఘా వ్యవస్థ రాష్ట్ర స్థాయి డేటాను 'సమీకృత ఆరోగ్య సమాచార వేదిక' (ఐహెచ్ ఐపీ), 'జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం(ఎన్ సీడీసీ)తో అనుసంధనం చేస్తుందని తెలిపారు. దీనితోపాటు ఐసీఎంఆర్ నేరుగా ఆసుపత్రుల నుంచి సేకరించిన శాంపిల్స్ ద్వారా హెచ్ 1ఎన్ 1 వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలను తక్షణమే గుర్తించి, నివారణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. "దేశంలో ఏ వైరస్ ఎలా వ్యాప్తి చెందుతుందో మనకు ఎలా తెలుస్తుంది? కొవిడ్ తర్వాత, భారతదేశంలో ఏ సమయంలో ఏం జరుగుతుందో రియల్ టైమ్ లో గుర్తించే సామర్థ్యాన్ని మనం పెంచుకున్నాం. మేము బహుళ స్థాయిల్లో నిఘా పెడతాం. మొదట ఐహెచ్ ఐపీ, ఎన్ సీడీసీ నిఘా ద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఇన్ఫెక్షన్ల సమాచారం వస్తుంది. దాన్ని మేము తీసుకుంటాం. వారి ల్యాబ్ ల నుంచి వచ్చిన నివేదికలు కూడా మాకు అందుతాయి. ఇవి కాకుండా, ఈ హెచ్ 1ఎన్ 1 వైరస్ లాంటి పర్రతి సింర్డోమ్ లను కనిపెట్టడం కోసం, మేము దేశమంతటా 73 ల్యాబ్ లు/ ఆసుపత్రుల ద్వారా ఐసీఎంఆర్ సెంటినెల్ నిఘాను ఏర్పాటు చేశాం. ఇది ఎన్ సీడీసీ కంటే పై స్థాయిలో జరుగుతుంది" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్ తెలిపారు.

### విపరీతంగా పెరుగుతున్న కేసులు

ఇతర శ్వాసకోశ వైరస్ లతో పోలిస్తే హెచ్ 1ఎన్ 1 ఇన్ఫెక్షన్లు దేశవ్యాప్తంగా విపరీతంగా పెరుగుతున్నాయని రాజీవ్ బాల్ తెలిపారు. అదే సమయంలో కొవిడ్-19 కేసులు స్థిరంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. "ప్రస్తుతం శ్వాసకోశ నిఘా ప్రకారం, హెచ్ 1ఎన్ 1 (ఇన్ ఫ్లూయెంజా-ఏ) ఎక్కువగా వ్యాప్తిలో ఉంది. మనుషులకు ఇన్ ఫ్లూయెంజా-ఏ, ఇన్ ఫ్లూయెంజా- బి అనే రెండు రకాలు వస్తాయి. ఇన్ ఫ్లూయెంజా-ఏలో మేము ఎక్కువగా చూస్తున్నది హెచ్ 1ఎన్ 1 వైరస్ . ఇది సుమారు 97-98 శాతంగా ఉంది. కాగా హెచ్ 3ఎన్ 2 రకం వైరస్ కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే ఉంది. దీనితోపాటు విక్టోరియా లీనియేజ్ కి చెందిన ఇన్ ఫ్లూయెంజా-బి కూడా వ్యాప్తిలో ఉంది. ఇందులో రెండు రకాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒక్కటి మాత్రమే వ్యాప్తిలో ఉంది. అది కూడా




అంత ఎక్కువగా లేదు. హెచ్ 1ఎన్ 1 మాత్రమే ప్రధానంగా ఎక్కువగా వ్యాప్తిస్తోంది. మూడోది సార్స్ -కోవ్ -2 (కొవిడ్ -19) కేసులు అంతకు ముందు కొద్దిగా ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇప్పుడు అవి తగ్గుముఖం పడుతున్నాయి" అని భారత వైద్య పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్ చెప్పారు.

### ఈ వైరస్ లక్షణాలు ఇవే!

అయితే హెచ్ 1ఎన్ 1తో కూడిన ఈ సీజనల్ ఇన్ ఫ్లూయెంజా సాధారణంగా దానింతట అదే తగ్గిపోతుందని ఐసీఎంఆర్ ప్రకటించింది. జ్వరం, దగ్గు, తలనొప్పి, ఒళ్లు నొప్పులు దీని సాధారణ లక్షణాలు అని పేర్కొంది. సరైన వైద్యం, రక్షణ, విశ్రాంతి ఉంటే చాలా వరకు ఈ వ్యాధి నుంచి కోలుకోవచ్చని స్పష్టం చేసింది. కాగా, దేశ రాజధాని దిల్లీలో స్వైన్‌ఫ్లూ (ఎచ్1ఎన్1) కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ఈ సంఖ్య 2,300 దాటింది. ఈ ఏడాది దిల్లీలో ఇప్పటివరకు దాదాపు మూడు వేల ఇన్‌ఫ్లూయెంజా కేసులు నమోదయ్యాయని.. వాటిలో 2,308 హెచ్1ఎన్1 కేసులు ఉన్నాయని దిల్లీ వైద్యశాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ వెల్లడించారు. అయితే ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని ఆయన పేర్కొన్నారు.

# సంపాదకీయం

## బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో కడప జిల్లానూ చేర్చండి

ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖామాత్యులు కందుల దుర్గేశ్ ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరంలో రాష్ట్రంలోనే తొలిసారిగా నిర్మించిన బుద్ధ విహార ప్రారంభోత్సవంలో.. బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కృషి చేస్తున్నామని ప్రకటించడం ఆంధ్రులకు ఆనందం కలిగించింది. ఆంధ్రప్రదేశ్‌ను బౌద్ధ పర్యాటకానికి ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొట్లకొండ, బావికొండ, ఆదుర్రు, ఉండ్రాజవరం, అమరావతి, నాగార్జునకొండ, ఘంటసాల వంటి ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను అనుసంధానిస్తూ బౌద్ధ పర్యాటక వలయం ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కృషి చేస్తున్నట్టు చెప్పారు. దేశంలో బౌద్ధులు నిర్మించిన రెండు రకాల స్థూపాలున్నాయి. అవి శారీరక స్థూపాలు, ఉద్దేశిక స్థూపాలు. బుద్ధుని మహానిర్యాణం తరువాత శారీరక అవశేషాలపై నిర్మించినవి శారీరక స్థూపాలు కాగా, ప్రత్యేక సందర్భాలలో నిర్మించినవి ఉద్దేశిక స్థూపాలుగా ప్రసిద్ధి గాంచాయి. వైఎస్ఆర్ కడప జిల్లాలో నందలూరు మండలం అడపూరు గుట్టలపై ఘనకీర్తి గాంచిన బహు పెద్దవైన ఉద్దేశిక స్థూపాలున్నాయి. క్రీస్తుశకం 7వ శతాబ్దంలో దక్షిణ భారత పర్యటన జరిపిన చైనా యాత్రికుడు హుయన్‌త్సాంగ్ ప్రపంచానికి వీటి గురించి తెలియజేశారు. రేనాటి చోళులు ఈ స్థూపాలను నిర్మించినట్టు ఆయన విశదీకరించారు. అంతేగాక కుందూ నది ఒడ్డున ఉన్న పెద్దముడియంలోనూ, పెన్నా పక్కన వెలసిన పుష్పగిరిలోనూ, ఖాజీపేట మండలంలోని ఓ కొండపైన గల నేలమాళిగలోనూ బౌద్ధ అవశేషాలు ఉన్నాయి. క్రీ.శ. 190506లో జమ్మలమడుగు దగ్గరలోని పెద్దముడియంలో భారత పురాతత్వ సర్వేక్షణ సంస్థ జరిపిన తవ్వకాలలో క్రీ.శ. 1 లేదా 2వ శతాబ్దానికి చెందిన బౌద్ధ స్థూపం కనుగొన్నారు. అక్కడ లభించిన మట్టి పాత్రలు, మట్టి బొమ్మలు, పూసలు, శాతవాహనుల సీసపు నాణేలు చెన్నై ప్రభుత్వ ప్రదర్శనశాలకు తరలించారు. ఈనాటికీ పెద్దముడియం మండల కేంద్రంలో దక్షిణ దిక్కున అర కిలోమీటరు పరిధిలో శిథిల స్థూపాలున్నాయి. కాకతీయ సామ్రాజ్ఞి రాణి రుద్రమదేవి సామంత రాజైన అంబదేవుడు పాలించిన అలనాటి వల్లభాపురం అనే నేటి వల్లూరు మండలంలో పెన్నా నదీ తీరాన ఉన్న పుష్పగిరిలో క్రీ.శ. 1వ శతాబ్ది కాలం నాటి బౌద్ధ స్థూపం వెలుగుచూసింది. పంచకోణాకృతితో నక్షత్రాకారంలోని వేదికపై నిర్మించినదీ స్థూపం. ఇలా అయిదు కోణాల ఆకృతిలో చేపట్టిన నిర్మాణాలు కాలగమనాన్ని గణించే సాధనంగా వినియోగంలో ఉండివుంటాయి. మాసాలు, చంద్ర గమనాన్ని, ఉత్తరాయణాన్ని, దక్షిణాయణాన్ని లెక్కించడం ఆనాటి బౌద్ధ పండితుల ఆనవాయితీ. బౌద్ధుల కాలమాన గణన గణనీయమైనది. కడపకర్నూలు జాతీయ రహదారిపై ఉన్న ఖాజీపేట మండలంలోని ఒక కొండపై గల నాగ నాదేశ్వర కోనకు కుడివైపున ఉన్న నేలమాళిగ క్రీ.శ. 23 శతాబ్దాల వారసత్వ నెలవు. ఈ నేలమాళిగ వద్దనే బుద్ధుని పాద ముద్రలున్నాయి. ఇటువంటి బౌద్ధ ప్రాశస్త్యమున్న ప్రదేశాలు అన్ని జిల్లాల్లో ఉండి ఉండవచ్చు. రాయలసీమలో బాహుదా నది ఒడ్డున నందలూరుఅడపూరు బౌద్ధ స్థూపాలను బౌద్ధ పర్యాటక వలయంలో చేర్చాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను కోరాము. అలాగే పెద్దముడియం, పుష్పగిరి, ఖాజీపేట నాగ నాదేశ్వర కోనను కూడా బౌద్ధ పర్యాటక వలయంలో భాగస్వామ్యం చేసి, కడప జిల్లాలో బౌద్ధ పర్యాటకానికి పట్టం కట్టవలసిందిగా మనవి చేస్తున్నాం. కానీ, పరిపాలన సగకాలం గడిచేసరికే పరిస్థితులు ఏ విధంగా మారుతున్నాయో ప్రతిరోజూ చూస్తున్నాము. ఒకవైపు ప్రభుత్వ పాలన, మరొకవైపు పార్టీ నిర్వహణ కూడా. అగ్ర నాయకుల నుంచి కింది వరకు. అందువల్లనే పార్టీ ఇట్లా తయారవుతున్నది. సాక్షాత్తు ముఖ్యమంత్రి నుంచి పీసీసీ అధ్యక్షుడి నుంచి, ఇతర మంత్రుల వరకు రకరకాల ఆరోపణలకు గురికావటం ప్రతిపక్షాల నుంచి, ప్రజల నుంచి అయితే అది వేరు. కానీ కాంగ్రెస్ పార్టీకే చెందిన సీనియర్ నాయకులు ఆరోపణలు చేస్తుంటే? అందులో అవినీతి ఆరోపణలు కూడా ఉంటే? ప్రతిపక్షాలు, ప్రజలు చేస్తున్నటువంటి అవినీతి ఆరోపణలే వీరి నుంచి కూడా వినవస్తే? అవి కేవలం పార్టీ పదవులు, ప్రాధాన్యతకు సంబంధించిన ఫిర్యాదులు అవుతే రాజకీయాల్లో ఇది మామూలే అనుకుని వదిలివేయవచ్చు. కానీ ఆర్థిక సంబంధమైన అవినీతి ఆరోపణలు కూడా అయితే? ఆ విధంగా ఏమి జరుగుతున్నదో ప్రస్తుతం మరొక రెండు చూస్తున్నాము. ఉదాహరణకు 22-ఏను పురస్కరించుకుని పరిపాలనాపరమైన గందరగోళం అటు ప్రజలను, ఇటు పాలనా వ్యవస్థను తీవ్రంగా కుదిపేస్తున్నది. అవినీతి ఆరోపణలు చెలరేగుతున్నాయి. అవి ముఖ్యమంత్రి వైపు కూడా తిరుగుతున్నాయి. అందువల్ల కలుగుతున్న అప్రతిష్ట నానాటికీ పెరిగిపోతున్నది. అటువంటి సంకటస్థితిలో ముఖ్యమంత్రి అయిన వ్యక్తి చేయవలసిందేమిటి? ఇక్కడ ఉండి పరిస్థితులను చక్కబెట్టాలి. కానీ, ముఖ్యమంత్రి చేసిందేమిటి? అంతా సంబంధిత మంత్రిపైన, ఆయన సంబంధిత అధికారులపైన నెట్టివేశారు. ప్రభుత్వాధినేత అర్జంటుగా రెండువారాల విదేశీ పర్యటనలకు వెళ్లారు. అది రసాభాస కావడంతో మధ్యలో తిరిగివచ్చారు. ఇందులో మన ఆశ్చర్యాన్ని మరింత పెంచేది ఇంకొకటి ఉన్నది. 22-ఏకు సంబంధించిన అవినీతి ఆరోపణలు సంబంధిత మంత్రిపై ముఖ్యమంత్రిపై కూడా వినవస్తున్నాయి. అవి నిజం కావొచ్చు, కాకపోవచ్చు. కానీ నిజమై ఉంటాయనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నప్పుడు, సీతమ్మవలె అగ్నిప్రవేశం చేసి, విషయాన్ని పూర్తిగా నిగ్గుతేల్చి, అనుమానాలు నివృత్తి చేయటం ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రికి కూడా అవసరం.

## కొత్త ప్రపంచంలో కీలకశక్తిగా భారత్!




అంతర్జాతీయంగా బలాబలాల సమీకరణలు మారుతున్నాయి. కొత్త పొత్తులు కుదురుతున్నాయి. ఇటీవల కుదిరిన మక్కా రక్షణ ఒప్పందం; బలపడుతున్న చైనా-రష్యా భాగస్వామ్యం; భారత్, అమెరికాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాల పునరుద్ధరణ... వంటి మూడు ముఖ్య పరిణామాలను ప్రత్యేకంగా పరిగణించాలి. ప్రపంచం పాత భద్రతా కూటముల నుంచి బహుళ శక్తి కేంద్రాలకు మారుతున్నట్లు ఇవి సూచిస్తున్నాయి. భారత్ తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూనే ప్రధాన కూటముల నుంచి గరిష్ఠ ప్రయోజనాలను పొందడానికి ఈ పరిస్థితులను ఒడుపుగా ఉపయోగించుకోవాలి. ఆగస్టు ఏడో తేదీన పాకిస్థాన్, సౌదీ అరేబియా, తుర్కియేలు సంతకం చేసిన మక్కా సంయుక్త రక్షణ ఒప్పందం, పశ్చిమాసియా భద్రతా రంగంలో అత్యంత ప్రభావశీల పరిణామం. దీనికింద మూడు దేశాలు రాజకీయ, సైనిక సమన్వయం, సంయుక్త విన్యాసాలు, గూఢచర్య సహకారం, రక్షణ-పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించుకోవాలని లక్షిస్తున్నాయి. పాక్ గణనీయ సైనిక మానవశక్తిని, యుద్ధ అనుభవాన్ని, అణ్వస్త్ర పటిమను అందిస్తుంది. తుర్కియే అధునాతన ఆయుధాల తయారీ ప్రజ్ఞను, డ్రోన్లను, నాటో ప్రమాణాలు కలిగిన సాంకేతికతలు, పోరాట సామర్థ్యాలను అందిస్తుంది. సౌదీ అరేబియా అమిత ఆర్థిక, ఇంధన వనరులను సమకూరుస్తుంది. తమ భద్రత కోసం పూర్తిగా అమెరికా మీదనే ఆధారపడటం మంచిది కాదనే గ్రహింపు ఈ త్రైపాక్షిక ఒప్పందానికి మూలమైంది. అయినా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రాంతీయ పోరాట భారాన్ని పంచుకునే దిశగా మక్కా ఒప్పందం 'పెద్ద, సాహసోపేతమైన అడుగు' అని స్వాగతించారు. ఈ ఒప్పందం అమెరికా వ్యతిరేక కూటమిని ఏర్పరచడం లేదని గమనించాలి. వాస్తవానికి, ఈ మూడు దేశాలకు వాషింగ్టన్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. సౌదీ అరేబియా అమెరికాతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే తన భద్రతా సంబంధాలను విస్తరించుకుంటోంది. తుర్కియే నాటోలో ఉంటూనే పశ్చిమాసియాలో స్వతంత్ర పాత్రను పోషించదలచింది. పాకిస్థాన్ తన సైనిక సామర్థ్యాలను విస్తృత భౌగోళిక రాజకీయ ప్రభావంగా మార్చుకోవాలని చూస్తోంది. భారతదేశం మక్కా ఒప్పందంపై అనవసర ఆందోళనలను పెట్టుకోనక్కర్లేదు. పాక్ కోణం నుంచి మాత్రమే ఈ ఒప్పందాన్ని చూడకూడదు. భారత్‌కు సౌదీతో ఇంధనం, పెట్టుబడులు, రక్షణ, ఉగ్రవాద నిరోధక రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. గల్ఫ్ ప్రాంతం భారత ఇంధన భద్రతకు, వాణిజ్యానికి ఎంతో కీలకమైనది. భారత్ తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి సరైన అడుగులు వేయాలి.

### చైనా- రష్యా భాగస్వామ్యం

ఒకవైపు పశ్చిమాసియాలో కొత్తగా మక్కా ఒప్పందం కుదరగా, మరోవైపు చైనా-రష్యాల మధ్య వ్యూహాత్మక బంధం బలపడుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ బీజింగ్ పర్యటన సందర్భంగా రెండు దేశాలు తమ సహకార ఒప్పందాన్ని పొడిగించాలని నిశ్చయించాయి. 2026 ప్రథమార్ధంలో చైనా-రష్యా వాణిజ్యం గణనీయంగా పెరిగింది. చైనా ఆర్థిక బలం, రష్యా ఇంధన వనరులు, సైనిక నైపుణ్యం ఉభయ తారకంగా నిలుస్తున్నాయి. కానీ, పెరుగుతున్న చైనా-రష్యా సహకారం వాషింగ్టన్‌ను ఇబ్బంది పెడుతోంది. అమెరికా ఏకకాలంలో ఐరోపాలో రష్యాను, ఇండో-పసిఫిక్‌లో చైనాను నిరోధించాలి. అమెరికా-ఐరోపాల అధీనంలోని 'స్విఫ్ట్'కు ప్రత్యామ్నాయంగా కొత్త చెల్లింపు యంత్రాంగాలను చైనా, రష్యాలు సృష్టిస్తున్నాయి, బ్రిక్స్, షాంఘై సహకార సంస్థ ద్వారా సమాంతర ఆర్థిక, దౌత్య వ్యవస్థ ఆవిర్భవిస్తోంది. ఇదంతా తన వ్యూహంపై పునరాలోచన చేసుకునేలా అమెరికాపై ఒత్తిడి పెంచుతోంది. ఈ నేపథ్యంలో మక్కా ఒప్పందం కుదిరిన మరునాడే ఆగస్టు 8న అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత ప్రధాని మోదీకి చేసిన ఫోన్ కాల్ చాలా ముఖ్యమైనది. ఉభయులూ వాణిజ్యం, రక్షణ, కీలకమైన సాంకేతికతలు, ఇంధన భద్రత గురించి చర్చించారు. ఇరుదేశాల మధ్య సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపైనా చర్చలు జరిగాయి. ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. తర్వాత ఆగస్టు 11న అమెరికా రాయబారి సెర్గియో గోర్, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ మధ్య వ్యూహాత్మక సహకారం, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకో వడంపై చర్చలు జరిగాయి. అంతేకాదు, 'కశ్మీర్ భారత్‌లో ముఖ్యమైన భాగం' అంటూ సెర్గియో గోర్ శ్రీనగర్‌లో వ్యాఖ్యానించడం గమ నార్హం. వాషింగ్టన్ తన ప్రాంతీయ సంబంధాలపై పునరాలోచన చేస్తోందనీ, భారత్ కూడా ఈ ప్రక్రియలో గట్టిగా నిమగ్నమవ్వాలని కోరుకుంటుందని భావించడానికి దీంతో ఆస్కారం ఏర్పడింది. అమెరికాకు భారత్ అనేక ప్రత్యేక ప్రయోజ నాలను అందిస్తుంది. అమెరికా, రష్యా, ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలతో ఏకకాలంలో సంబంధాలు ఉన్న ఏకైక ప్రధాన ఆసియా శక్తి భారతదేశమే. వాణిజ్య సుంకాల పెంపు, రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లపై భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ- భారత్, అమెరికాల్లో ఏ దేశం కూడా తమ సంబంధాల్లో దీర్ఘకాలిక క్షీణతను భరించలేదు.

### భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక

వాషింగ్టన్‌పై వ్యూహాత్మకంగా పూర్తిగా ఆధారపడకుండా భారత్ తన స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూనే రక్షణ సాంకేతికత, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధా రంగాల్లో సంబంధాలను బలపరచుకోవాలి. రష్యాతో రక్షణ, ఇంధన రంగాల్లో సంబంధాలను నిలబెట్టుకోవడమే కాదు, వాటిని మరింత పటిష్ఠం చేసుకోవాలి. మక్కా ఒప్పందం ద్వారా గల్ఫ్ దేశాలు పాక్ వైపు వెళ్లకుండా నివారించడానికి సౌదీతో సంబంధాలను విస్తరించాలి. తుర్కియేతో కొన్ని రంగాల్లో పోటీ ఉన్నప్పటికీ సంప్రదింపులను, ఆర్థిక సంబంధాలను కొనసాగించాలి. అమెరికా, రష్యా, ఇరాన్, సౌదీలతో ఏకకాలంలో సంబంధాలు నెరపగల సత్తాను ఇండియా కాపాడుకోవాలి. ప్రపంచం బహుళ ధ్రువ వ్యవస్థ వైపు వెళ్తోంది. భిన్న ధ్రువాల మధ్య పోటీలో ఇరుక్కుపోకుండా కొత్త వ్యవస్థలో తానూ ప్రముఖ శక్తిగా ఎదగడమే భారత్ ధ్యేయం కావాలి. కొత్త అంతర్జాతీయ వ్యవస్థలో ఇండియా తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూ అన్ని ప్రధాన శక్తులతో సమతౌల్య సంబంధాలను కొనసాగించడం ద్వారా గరిష్ఠ ప్రయోజనాలను పొందగలదు.

## మాయా లోకంలో... మంచి నిలిచేనా?



ఇప్పుడు సంపద పెరిగింది, సౌకర్యాలు పెరిగాయి, కానీ నమ్మకం తగ్గిపోయింది. ఎక్కడ చూసినా ఒక అనుమానం.. ఇతను నిజంగా నా మంచిని కోరుతున్నాడా? లేక నా దగ్గర నుంచి ఏదైనా తీసుకోవాలనుకుంటున్నాడా? పరాయి వ్యక్తి మోసం చేస్తే బాధ కలుగుతుంది. కానీ మనవాడే మోసం చేసినప్పుడు ఆ బాధకు మాటలు ఉండవు..స్నేహితుడని నమ్మితే లాభం కోసం లెక్కలు వేసేవాడు కనిపిస్తాడు. బంధువని నమ్మితే మన ఆపదను కూడా తన ప్రయోజనానికి ఉపయోగించుకునే మనస్తత్వం కనిపిస్తుంది. సలహా ఇస్తున్నట్టు కనిపించే వ్యక్తి కూడా, మన పరిస్థితి తనకు ఎలా ఉపయోగపడుతుందో ఆలోచిస్తున్నాడని తెలిసినప్పుడు, డబ్బు పోయిన బాధ కంటే నమ్మకం పోయిన బాధ ఎక్కువగా ఉంటుంది. అప్పుడు మనసులో ఒక ప్రశ్న మౌనంగా ఏడుస్తుంది.. నేను మంచిగా ఉండటం తప్పా? నిజాయితీగా ఉండటం తప్పా?

### మంచివాడి కన్నీళ్లను ప్రపంచం చూడదు..!

మంచివాడి బాధ చాలా విచిత్రమైనది. అతను మోసపోయినా అందరికీ చెప్పుకోలేడు. డబ్బు పోయినా పర్వాలేదు అంటాడు. మనసు విరిగినా ఏమీ కాలేదని నవ్వుతాడు. రాత్రి అందరూ నిద్రపోయిన తర్వాత మాత్రం ఒంటరిగా కూర్చొని, నేను ఎవరికి చెడు చేశాను? అని తనను తానే ప్రశ్నించుకుంటాడు.. కొన్నిసార్లు మంచి మనిషి ఓడిపోయినట్టు కనిపిస్తాడు. మోసం చేసినవాడు ముందుకు వెళ్లినట్టు కనిపిస్తాడు. అబద్ధం చెప్పినవాడు గెలిచినట్టు కనిపిస్తాడు. నిజాయితీగా ఉన్నవాడు వెనుకబడినట్టు అనిపిస్తుంది. కానీ జీవితాన్ని కేవలం డబ్బుతో కొలిస్తే నిజాయితీ ఓడిపోయినట్టు కనిపిస్తుంది. మనిషితనంతో కొలిస్తే అసలు విజేత ఎవరో తెలుస్తుంది. చెడు మార్గంలో సాధించిన విజయం కాలంతో మసకబారుతుంది. ధర్మంతో నడిచిన అడుగులు తరాల జ్ఞాపకాల్లో నిలిచిపోతాయి.

### మంచితనం అమాయకత్వం కాదు...

మంచివాడిగా ఉండటం అంటే ప్రతి ఒక్కరినీ గుడ్డిగా నమ్మడం కాదు. మంచితనాన్ని కాపాడుకోవాలి.. అమాయకత్వాన్ని మాత్రం అధిగమించాలి. మంచివాడికి హద్దులు ఉండాలి. అవసరమైనప్పుడు లేదు అని చెప్పాలి. తన డబ్బును రక్షించుకోవాలి. తన కుటుంబాన్ని రక్షించు కోవా లి. తన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి. క్షమించడం మహోన్నతమైన గుణం.. కానీ అదే వ్యక్తి చేతిలో మళ్లీ మళ్లీ గాయపడటం మంచితనం కాదు.. వివేకం లేకపోవడం. మనల్ని గౌరవించేవారిని దగ్గర చేసుకోవాలి, మన నమ్మకాన్ని పదేపదే దెబ్బ తీసేవారికి దూరం కావాలి. మనసు మృదువుగా ఉండాలి, నిర్ణయం మాత్రం దృఢంగా ఉండాలి. అదే నిజమైన పరిపక్వత. జీవితం మనకు నేర్పే పాఠం ఇదే. అందరినీ ప్రేమించవచ్చు, కానీ మన శాంతిని ఎవరి చేతుల్లోనూ పెట్టకూడదు.

### శాస్త్రం ఏమి చెబుతున్నది..

మంచితనం కేవలం ఆధ్యాత్మిక విలువ కాదు. మనో విజ్ఞానం కూడా ఆరోగ్యకరమైన మానవ సంబంధాల ప్రాధా న్యతను గుర్తిస్తుంది. నమ్మకం, సామాజిక అనుబం ధం, పరస్పర సహకారం, కరుణ, కుటుంబ బంధాలు మని షికి మానసిక బలాన్ని ఇస్తాయి. ప్రతి మనిషినీ అనుమాని స్తూ, ప్రతి సంబంధంలో లాభనష్టాల లెక్కలు వేస్తూ జీవిస్తే, మనిషి బయట ప్రపంచం నుంచి మాత్రమే కాదు, తనలోని ప్రశాంతత నుంచి కూడా దూరమవుతాడు. మోసం చేసి సంపాదించిన డబ్బుతో మనశ్శాంతి కొనలేకపోవచ్చు. ఇతరుల నమ్మకాన్ని అమ్ముకుని సంపాదించిన సంపద ఇంటిని పెద్దదిగా చేయవచ్చు.. కానీ ఆ ఇంట్లో ప్రేమను పెంచదు.

### మంచి మనిషి ఎలా బతకాలి?

మనిషి, మంచిగా ఉండాలి కానీ అమాయకంగా కాదు. నిజాయితీగా ఉండాలి కానీ వివేకం లేకుండా కాదు. ప్రేమించాలి కానీ ఆత్మగౌరవాన్ని కోల్పోకుండా. సహాయం చేయాలి కానీ తన జీవితాన్ని నాశనం చేసుకునేంత వరకు కాదు. క్షమించాలి కానీ మళ్లీ అదే మోసానికి తనను తాను అప్పగించకూడదు.. చీకటి ఎక్కువైందని సూర్యుడు తన వెలుగును తగ్గించడు. ఎండిపోయిన నేల ఉందని చెట్టు నీడ ఇవ్వడం ఆపదు. సముద్రంలో ఉప్పు ఎక్కువగా ఉందని నది తన తీపిని వదులుకోదు. అలాగే ప్రపంచంలో మోసం పెరిగిందని మనిషి తన మంచితనాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదు.. ఈ భూమిపై మంచి మనిషికి స్థానం ఉంది. అది ఒక తల్లి ప్రార్థనలో ఉంటుంది. ఒక తండ్రి నిశ్శబ్ద త్యాగంలో ఉంటుంది. కష్టాల్లో తోడుగా నిలిచే నిజమైన స్నేహితుడిలో ఉంటుంది. రోగి బాధను తన బాధగా భావించే వైద్యుడి చేతిలో ఉంటుంది. నిస్వార్థంగా బోధించే గురువులో ఉంటుంది. ఎవరూ చూడకపోయినా ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టే చేతిలో ఉంటుంది.

### మంచితనాన్ని వదులుకోకు...

మనిషి మనిషిని మోసం చేస్తున్న ఈ ప్రపంచంలో కూడా, ఎవరినీ మోసం చేయకుండా జీవించే ఒక మనిషి ఉన్నంతకాలం మనిషితనం చనిపోలేదు.. మంచి మనిషీ మంచితనాన్ని చూసి ప్రపంచం నవ్వినా దాన్ని వదులుకోకు. నిన్ను మోసం చేసినవారి వల్ల నీ హృదయం రాయిగా మారనివ్వకు. నీవు డబ్బును, సంబంధాన్ని, నమ్మకాన్ని కోల్పోవచ్చు.. కానీ నీ అంతరాత్మను మాత్రం కోల్పోకు. ఎందుకంటే ఈ ప్రపంచం చివరికి మోసగాళ్లను కాదు.. నమ్మదగిన మనుషులనే వెతుకుతుంది. మంచి వాడిగా ఉండటం ఓటమి కాదు.. కొన్నిసార్లు అది చాలా కఠినమైన యుద్ధం. ఆ యుద్ధంలో నీకు తోడుగా నిలిచేది నీ మనసాక్షి. అదే నీ నిజమైన సంపద. ప్రపంచం నిన్ను మోసం చేసినా, నువ్వు ప్రపంచంలా మారిపోకు. నీలోని మంచితనాన్ని కాపాడుకో. ఎందుకంటే, ఈ చీకటి ప్రపంచంలో ఇంకా వెలుగునిచ్చే కొన్ని దీపాలు ఉన్నాయి. ఆ దీపాల్లో ఒకటి నువ్వు కావచ్చు.

## అట్లాంటి నేతలతో ఇట్లాంటి పార్టీయే



చేనులో మంచి దోస విత్తనాలు వేస్తాము. తీగలు బాగా వచ్చి కొంతకాలం మంచి కాయలు వస్తాయి. తర్వాత సీజన్ అయిపోయి కుక్కమూతి పిందెలు రావటం మొదలవుతుంది. అది ప్రకృతి సహజమైన క్షీణత గనుక అంతటితో వదలి పెడుతాము. కాంగ్రెస్ పరిస్థితి అదే విధంగా ఉన్నది. అనేక దశాబ్దాలపాటు దేశానికి మంచి నాయకులను ఇచ్చింది. కొంతకాలంగా కుక్కమూతి పిందెలను కాయటం మొదలుపెట్టింది. వారు నడిపే ప్రభుత్వాలు కూడా అందుకు తగినట్టుగా ఉండటం సహజం. కనుక వారినిక వదిలివేయటం తప్ప ప్రత్యామ్నాయంలేదు. తెలంగాణలో ప్రస్తుత పరిస్థితిని చూద్దాము. స్వయంగా తమ ప్రతిభ ఏమీ లేకున్నా కొన్ని కారణాల వల్ల అధికారానికి వచ్చారు. వివేకం, సమర్థత ఉన్నవారైతే బాగా పరిపాలిస్తారు. పార్టీని బలోపేతం చేసుకుంటారు. తమ అధికారం దీర్ఘకాలికం అయ్యే విధంగా ప్రజాదరణ సంపాదిస్తారు. కానీ, పరిపాలన సగకాలం గడిచేసరికే పరిస్థితులు ఏ విధంగా మారుతున్నాయో ప్రతిరోజూ చూస్తున్నాము. ఒకవైపు ప్రభుత్వ పాలన, మరొకవైపు పార్టీ నిర్వహణ కూడా. అగ్ర నాయకుల నుంచి కింది వరకు. అందువల్లనే పార్టీ ఇట్లా తయారవుతున్నది. సాక్షాత్తు ముఖ్యమంత్రి నుంచి పీసీసీ అధ్యక్షుడి నుంచి, ఇతర మంత్రుల వరకు రకరకాల ఆరోపణలకు గురికావటం ప్రతిపక్షాల నుంచి, ప్రజల నుంచి అయితే అది వేరు. కానీ కాంగ్రెస్ పార్టీకే చెందిన సీనియర్ నాయకులు ఆరోపణలు చేస్తుంటే? అందులో అవినీతి ఆరోపణలు కూడా ఉంటే? ప్రతిపక్షాలు, ప్రజలు చేస్తున్నటువంటి అవినీతి ఆరోపణలే వీరి నుంచి కూడా వినవస్తే? అవి కేవలం పార్టీ పదవులు, ప్రాధాన్యతకు సంబంధించిన ఫిర్యాదులు అవుతే రాజకీయాల్లో ఇది మామూలే అనుకుని వదిలివేయవచ్చు. కానీ ఆర్థిక సంబంధమైన అవినీతి ఆరోపణలు కూడా అయితే? ఆ విధంగా ఏమి జరుగుతున్నదో ప్రస్తుతం మరొక రెండు చూస్తున్నాము. ఉదాహరణకు 22-ఏను పురస్కరించుకుని పరిపాలనాపరమైన గందరగోళం అటు ప్రజలను, ఇటు పాలనా వ్యవస్థను తీవ్రంగా కుదిపేస్తున్నది. అవినీతి ఆరోపణలు చెలరేగుతున్నాయి. అవి ముఖ్యమంత్రి వైపు కూడా తిరుగుతున్నాయి. అందువల్ల కలుగుతున్న అప్రతిష్ట నానాటికీ పెరిగిపోతున్నది. అటువంటి సంకటస్థితిలో ముఖ్యమంత్రి అయిన వ్యక్తి చేయవలసిందేమిటి? ఇక్కడ ఉండి పరిస్థితులను చక్కబెట్టాలి. కానీ, ముఖ్యమంత్రి చేసిందేమిటి? అంతా సంబంధిత మంత్రిపైన, ఆయన సంబంధిత అధికారులపైన నెట్టివేశారు. ప్రభుత్వాధినేత అర్జంటుగా రెండువారాల విదేశీ పర్యటనలకు వెళ్లారు. అది రసాభాస కావడంతో మధ్యలో తిరిగివచ్చారు. ఇందులో మన ఆశ్చర్యాన్ని మరింత పెంచేది ఇంకొకటి ఉన్నది. 22-ఏకు సంబంధించిన అవినీతి ఆరోపణలు సంబంధిత మంత్రిపై ముఖ్యమంత్రిపై కూడా వినవస్తున్నాయి. అవి నిజం కావొచ్చు, కాకపోవచ్చు. కానీ నిజమై ఉంటాయనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నప్పుడు, సీతమ్మవలె అగ్నిప్రవేశం చేసి, విషయాన్ని పూర్తిగా నిగ్గుతేల్చి, అనుమానాలు నివృత్తి చేయటం ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రికి కూడా అవసరం. తను 19న ఢిల్లీలో జరిగిన పార్టీ సమావేశాల్లో పాల్గొని రాత్రికి తిరిగి వచ్చినట్టయితే వేరుగా ఉండేది. కానీ, ఇక్కడి ఇంత తీవ్రమైన సమస్యలను వదిలివేసి రెండు వారాలపాటు విదేశీయాత్రలకు సన్నాహాలు చేస్తే ఏమనుకోవాలి? అందుకు చెప్తున్న కారణం పెట్టుబడులను ఆకర్షించటం. కానీ, ఇంతవరకు చేసిన అటువంటి పర్యటనల్లో ఎంవోయూలకు మించి వచ్చిన వాస్తవ పెట్టుబడులు ఏమిటో అడిగినా చెప్పరు. అదీగాక, రాష్ట్రంలో తలెత్తిన అత్యవసర సమస్యలను కొలిక్కి తెచ్చిన తర్వాతనైనా పర్యటనలు పెట్టుకోవచ్చు. అదట్లుంచి, 22-ఏతోపాటు రాష్ట్రంలోని ఇతరత్రా భూముల చుట్టూ తిరుగుతున్న భారీ అవినీతి ఆరోపణలు, ప్రభుత్వ నిష్క్రియాపరత్వం నేపథ్యంలో, 19 నాటి ఢిల్లీ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధినాయకత్వానికి ముఖ్యమంత్రి ఇచ్చిన ఒక హామీ అనివార్యంగా గుర్తుకువస్తున్నది. వచ్చే సంవత్సరం జరిగే ఏడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం ఎటువంటి చేయూత అవసరమైనా ఇచ్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నదని ముఖ్యమంత్రి ప్రకటించినట్టు వార్తలు వచ్చాయి. చేయూత అంటే ప్రధానంగా ఆర్థిక వనరులని తెలిసిందే. ఏడు రాష్ట్రాల్లో గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ చిన్నవి. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నది. భారీగా నిధులు అవసరమయ్యేవి యూపీ, పంజాబ్, గుజరాత్. మిగిలిన నిర్వచనాలు ప్రజలు చెప్పుకోవచ్చు. 22-ఏ వంటి కేసులను అట్లుంచి, అవినీతి ఎట్లా విజృంభిస్తున్నదో టి.జీవన్‌రెడ్డి వంటి నాయకుడు నిన్నటివరకు చెప్పగా, గతంలో, ఇప్పుడు కోమటిరెడ్డి సోదరుల నుంచి వింటున్నాము. వీరివలె ఇంకా పార్టీలోనే ఉన్న మరొక సీనియర్ నాయకుడు చిన్నారెడ్డి, టికెట్ల అమ్మకం ఆరోపణలు చేశారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా అయితే సీరియల్ ఆరోపణలు చేస్తున్నారు. తమ జోలికి వస్తే 'గుట్టంతా విప్పుతా'నని ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ బాధ్యుల గురించి ఏమి చూస్తున్నామో, అదే పార్టీ పరిస్థితిలో అంతే అధ్వానంగా కనిపిస్తున్నది. ఒకటి కుక్కమూతి పిందె దశకు క్షీణించినప్పుడు, రెండవ దాని పరిస్థితి కూడా అంతే కావడం అనివార్యం. కాంగ్రెస్‌లో గ్రూపు కలహాలు ఎప్పుడూ ఉన్నవేనన్నది తెలిసిందే. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవులు, ప్రాబల్యాలు, పార్టీలో గతం నుంచి ఉన్నవారు, కొత్తగా వచ్చినవారు, పార్టీ కోసం కష్టించి పని చేస్తున్నవారు, డబ్బున్నవారు, పెద్ద కులాలు, చిన్న కులాల వంటి వివాదాలు కొత్తకాదు. ఇదంతా పార్టీలోని ప్రజాస్వామ్యానికి చిహ్నమని పార్టీ పెద్దలు సర్ది చెప్పగా, ప్రజలు కూడా అందుకు అలవాటుపడిపోయారు. కానీ అంత మాత్రాన కుక్కమూతి పిందెలురావు. ఇటువంటి పరిస్థితి గతంలో ఉండటానికి, ఇప్పటికి గల తేడాను గుర్తించకపోవటం పొరపాటవుతుంది. కొంతకాలం క్రితం వరకు ఇక్కడ ఉమ్మడి రాష్ట్రంతోపాటు కేంద్రస్థాయిలో బలమైన, సమర్థవంతమైన నాయకత్వాలుండేవి. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వాలకు కూడా. కనుక, రాష్ట్రాల్లో ఈ తరహా సమస్యలు తలెత్తినప్పుడు వారు తగు విధంగా సర్దుబాట్లు చేసి అదుపులో పెట్టేవారు. మంచి దోసతీగలు, మంచికాయలు అని మొదట అనుకున్నది

## విద్యార్థులపై దాడిని ఖండిస్తూ
# యువజన కాంగ్రెస్ నిరసన



ఆసిఫాబాద్ : విద్యార్థులపై దాడికి పాల్పడిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జాతీయ యువజన కాంగ్రెస్ పిలుపు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం దారుణమని నాయకులు ఆరోపించారు. దేశంలో విద్యాప్రమాణాలు పడిపోవడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. విద్యార్థులకు న్యాయం చేయాలని, వారిపై దాడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో బీజేపీ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగడతామని తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుకొండ కమల్‌నాథ్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నితిన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు తారిక్ అహ్మద్, ఆసిఫాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రాపర్తి మురళి, లింగాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు జాదవ్ రమేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలగల సాయికుమార్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు వినోద్, టౌన్ అధ్యక్షుడు ప్రభాకర్, రెబ్బెన మండల అధ్యక్షుడు పూదరి సాయి, జైనూర్ మండల అధ్యక్షుడు మందాడి లింగు, వాంకిడి ఇన్‌చార్జి ఉప్పల కృష్ణ, నార్నూర్ మండల ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు కొండు సాయి, ఎల్లూరి రాము, షేక్ అజీముద్దీన్, పరమేష్‌పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ముడి బియ్యం
# సరఫరా వేగవంతం చేయాలి
### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల,: జిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించిన సిఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పౌరసరఫరాల సంస్థ ఆదేశాల మేరకు రైస్ మిల్లర్లు ముడి బియ్యాన్ని వెంటనే సరఫరా చేయాలని, సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.రబీ 2024-25 సీజన్‌కు సంబంధించిన సిఎంఆర్‌ను ఈ నెల 31వ తేదీ లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని,మిగిలిన సిఎంఆర్‌ను ప్రాధాన్యతతో పూర్తి చేసి,ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేయాలని తెలిపారు.ఖరీఫ్, రబీ 2025-26 సీజన్లకు సంబంధించిన సిఎంఆర్‌ను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని,ధాన్యం సేకరణ, మిల్లింగ్,బియ్యం సరఫరా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహిస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎ.సి.ఎస్.ఓ., రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం,క్రమశిక్షణతో సాధించాలి
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల: ఎంచుకున్న లక్ష్యాన్ని సంకల్పం,క్రమశిక్షణతో సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో జిల్లా కలెక్టర్, రామగుండం పోలీస్ కమిషనర్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిపుణ ఎస్.ఐ., పి.సి. ఉచిత శిక్షణ కేంద్రాన్ని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, ఎ.ఆర్.ఎస్.ఐ. సంపత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే పోలీసు శాఖలో ఎస్.ఐ., పి.సి. పోస్టుల కొరకు అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉత్తమ శిక్షకుల ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని,అభ్యర్థులు ఏకాగ్రతతో నేర్చుకొని సిలబస్ పూర్తి చేయాలని, అవసరమైన మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలిపారు.పోటీ పరీక్షలకు పూర్తి నైపుణ్యత కలిగి ఉండాలని,ఈ క్రమంలో జరిగే ప్రిలిమ్స్ పరీక్షలలో 10 వేల మంది ఎంపిక అయితే 2 వేల లోపు ఉండాలని, మెయిన్స్ లో 2 వేలకు 1 వేయి లోపు ఉండాలని, ఆ దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని సన్నద్ధం కావాలని తెలిపారు.ప్రతి సబ్జెక్టులో పూర్తి అవగాహన కలిగి ఉండాలని,క్రమం తప్పకుండా తరగతులకు హాజరై నైపుణ్యత పెంపొందించుకోవాలని తెలిపారు.ఉచిత శిక్షణ, ఉచిత పోటీ పరీక్షలకు తప్పనిసరిగా హాజరై వ్యక్తిగతంగా సామర్థ్యాన్ని తెలుసుకోవాలని, సబ్జెక్టులోని ప్రతి అంశంపై పట్టు సాధించాలని,ప్రతి విషయాన్ని నోట్ చేసుకోవాలని తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ పరీక్షలకు ప్రతి రోజును కౌంట్ డౌన్ చేసుకోవాలని,సెలవుతో సంబంధం లేకుండా శిక్షణకు హాజరై నైపుణ్యత, సామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు.దినసరి అలవాట్లను మార్చుకోవాలని,శిక్షణపై ఏకాగ్రత పెంచుకోవాలని, ప్రతిరోజు నేర్చుకోవాలని తెలిపారు.లక్ష్యాన్ని సాధించేందుకు సంకల్పంతో ముందడుగు వేయాలని, ప్రతి పనిలో నైపుణ్యత కలిగి ఉండాలని తెలిపారు.ఉన్నత స్థానాలను సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బయటపడ్డ ప్రపంచ దేశాల అప్పులు.. తొలి స్థానంలో అమెరికా భారత్ ఏ స్థానంలో ఉందంటే..?

ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ అప్పులు ఉన్న దేశాల జాబితా విడుదలైంది. ఇందులో అమెరికా తొలి స్థానంలో ఉండటం ఆర్థిక నిపులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అగ్రరాజ్యం అని చెప్పుకుంటున్న అమెరికా.. అప్పుల్లో నెంబర్ వన్ స్థానంలో ఉంది. భారత్ ఏ స్థానంలో ఉందంటే..

US Debt: బయటపడ్డ ప్రపంచ దేశాల అప్పులు.. తొలి స్థానంలో అమెరికా.. భారత్ ఏ స్థానంలో ఉందంటే..?

అమెరికా అంటే సంపన్న దేశమని ప్రపంచం మొత్తం అనుకుంటూ ఉంటుంది. అంతర్జాతీయ కంపెనీలు అన్నీ అక్కడ నుంచే ప్రపంచం మొత్తం విస్తరిస్తున్నాయి. అనేక ఆవిష్కరణలు అమెరికాలో పుట్టుకొస్తున్నాయి. దీంతో అమెరికా అంటే ధనవంతులు ఉండే దేశమని అందరూ భావిస్తూ ఉంటారు. కానీ అది అక్షరాలా నిజం కాదని తేలిది. తాజాగా ప్రపంచ దేశాల ప్రభుత్వ అప్పుల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వాలు తీసుకున్న రుణాలకు సంబంధించిన వివరాలను ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అంచనాలతో విజువల్ క్యాపిటలిస్ట్ సంస్థ విడుదల చేసింది. దాదాపు ముప్పై దేశాల వివరాలు ఇందులో ఉండగా.. షాకింగ్ విషయాలు వెలుగులో వచ్చాయి. ఎంత అగ్రరాజ్యమైనా సరే అప్పులు చేయడం తప్పదని అమెరికా అప్పుల లెక్కలను బట్టి చూస్తే అర్థమవుతుంది. అమెరికా నెత్తిన ఏకంగా 40 వేల బిలియన్ డాలర్ల భారీ అప్పు ఉన్నట్లు ఈ నివేదికలో తేలింది. ఈ జాబితాలో అమెరికా ఏకంగా తొలి స్థానంలో నిలిచింది. అమెరికాకు ఏకంగా 40 వేల 739 బిలియన్ డాలర్ల అప్పు ఉన్నట్టు

# వాట్సప్ వాడాలంటే డేట్ ఆఫ్ బర్త్ ఎంటర్ చేయాలా..? మరో ఫీచర్ తీసుకొస్తున్న మెటా












వాట్సప్‌లో త్వరలో మరో ఫీచర్ కనిపించనుంది. అదే డేట్ ఆఫ్ బర్త్ ధృవీకరణ. వాట్సప్ వాడాలంటే డేట్ ఆఫ్ బర్త్ వెరిఫికేషన్ తప్పనిసరి కావొచ్చు. ప్రస్తుతం ఈ ఆప్షన్‌ను వాట్సప్ భారత్‌లో పరీక్షిస్తోంది. పలు వినియోగదారులను పుట్టిన తేదీ నమోదు చేయమని కోరుతోంది. ప్రముఖ సోషల్ మీడియా మెస్సేజింగ్ యాప్ వాట్సప్ మరో కొత్త ఫీచర్‌ను పరీక్షిస్తోంది. ఇటీవల వాట్సప్ అనేక ఫీచర్లను కొత్తగా తీసుకొస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఇప్పుడు మరో ఫీచర్‌ను పరీక్షిస్తోంది. అదేంటంటే.. డేట్ ఆఫ్ బర్త్ ధృవీకరణ. ప్రస్తుతం ఈ ఫీచర్‌ను ఇండియాలోని పలు వినియోగదారులపై పరీక్షిస్తోంది. రాబోయే రోజుల్లో అందరి యూజర్లకు ఈ ఆప్షన్ కనిపించనుంది.

Whatsapp 2

వాట్సప్ యూజర్ల పుట్టిన తేదీని నమోదు చేయమని కోరుతోంది. ఈ మేరకు వాట్సప్‌లో ఒక ప్రాంప్ట్ కనిపిస్తోంది. ప్రస్తుతం డేట్ ఆఫ్ బర్త్ నమోదు చేయడం ఆప్షనల్ అయినప్పటికీ.. రాబోయే రోజుల్లో భారత చట్టాల ప్రకారం తప్పనిసరి కావొచ్చని వాట్సప్ తెలిపింది. ప్రస్తుతానికి డేట్ ఆఫ్ బర్త్ ధృవీకరణ తప్పనిసరి కాకపోవంతో వాట్సప్ యాక్సెస్ చేయడంపై ఎలాంటి ప్రభావం చూపదు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం కింద పిల్లల వ్యక్తిగత డేటాను సేకరించే ఫ్లాట్‌ఫామ్‌పై నిబంధనలు అమలు చేసేందుకు భారత్ సిద్ధమైంది.

Whatsapp 3

ఈ క్రమంలో వాట్సప్‌లో ఈ టెస్టింగ్ జరగడం చర్చనీయాశంగా మారింది. రాబోయే రోజుల్లో పుట్టిన తేదీ నమోదు చేయడం తప్పనిసరి కావొచ్చు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (DPDP) చట్టానికి అనుగుణంగా వినియోగదారులు తమ వయస్సును ధృవీకరించుకునేందుకు సహాయపడేందుకు ఈ టెస్టింగ్ ని ర్వహిస్తున్నట్లు వాట్సప్ ప్రతినిధులు చెబుతున్నారు. కేవలం ఫంక్షనాలిటీని పరీక్షిస్తున్నామని, వాట్సాప్‌ను ఉపయోగించడం కొనసాగించడానికి వినియోగదారుల వయస్సు అడగడం లేదని స్పష్టం చేసింది.

Whatsapp 4

వినియోగదారుల వయస్సు డేటాను ఇతర వినియోగదారులతో పంచుకోమని కోరడం లేదని వాట్సప్ ప్రతినిధులు చెప్పారు. చిన్నపిల్లల వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేసే ముందు వినియోగదారులు 18 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారా కాదా అనేది తనిఖీ చేసుకునేలా చట్టంలో నిబంధనలు ఉన్నాయి. దీనికి అనుగుణంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వాట్సప్ చెప్పుకొచ్చింది. భారత్‌లో సోషల్ మీడియాపై నియంత్రణ పెరుగుతోంది. అందులో భాగంగా వయస్సు నిర్ధారణ పరీక్ష వాట్సప్ నిర్వహించింది.

Whatsapp 5

దేశంలో ఇప్పటికే పలు రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నపిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించాయి. కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలు చిన్నపిల్లలు సోషల్ మీడియా వాడకుండా బ్యాన్ విధించాయి. ఇక మిగిలిన రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి. ఇప్పటికే ఆస్ట్రేలియాతో పాటు కొన్ని దేశాలు చిన్నపిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేసిన విషయం తెలిసిందే.

# ఈ సింపుల్ ట్రిక్‌తో మీ సిలిండర్‌లో ఎంత గ్యాస్ ఉందో ముందే తెలుసుకోవచ్చు..!






ఈ రెండు చిట్కాలతో పాటు గ్యాస్ అయిపోతోందో లేదో తెలుసుకోవడానికి మీరు ూౌ+ సిలిండర్ బరువును కూడా తనిఖీ చేయవచ్చు. అంతేకాకుండా మంట నీలం రంగుకు బదులుగా లేత పసుపు, నారింజ లేదా ఎరుపు రంగులో కనిపిస్తే, దాని..

ఎల్పీజీ సిలిండర్ ఎప్పుడు అయిపోతుందో చెప్పడం తరచుగా కష్టంగా ఉంటుంది. కొన్నిసార్లు అకస్మాత్తుగా గ్యాస్ అయిపోతుంటుంది. అలాంటి సమయంలో వంట చేయడం నిలిచిపోతుంది. కేవలం ఒకే సిలిండర్ ఉన్నవారికి ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. అటువంటి పరిస్థితులలో రీఫిల్ కోసం 2-3 రోజులు వేచి ఉండాల్సి రావచ్చు. కొన్ని నగరాల్లో ఈ నిరీక్షణ కొన్ని రోజుల వరకు కూడా ఉండవచ్చు.

మీరు ఇలాంటి సమస్యను నివారించాలనుకుంటే మీ సిలిండర్ అయిపోకముందే దాన్ని కనుక్కోవాలి. దీనికోసం మీరు కేవలం రెండు సులభమైన చిట్కాలను పాటించాలి. ఇందులో మీకు ఆ రెండు ట్రిక్స్ గురించి తెలుసుకుందాం..

LGP గ్యాస్ కొరతను గుర్తించడానికి వేడి నీటిని ఉపయోగించండి:

వేడి నీటిని ఉపయోగించి కేవలం కొన్ని సెకన్లలోనే ఎల్‌పిజి గ్యాస్ అయిపోవడాన్ని గుర్తించవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. మీకు కావలసిందల్లా ఒక గ్లాసు వేడి నీళ్ళు మాత్రమే.

ఈ చిట్కాను ప్రయత్నించడానికి ముందుగా ఒక గ్లాసు వేడి నీళ్ళు తీసుకోండి.

ఇప్పుడు ఈ నీటిని సిలిండర్ బయటి ఉపరితలంపై పై నుండి కిందికి నెమ్మదిగా పోయండి.

వేడి నీళ్ళు పోసిన తర్వాత సుమారు 10 సెకన్ల పాటు ఆగండి.

సుమారు 10 సెకన్ల తర్వాత మీ చేతితో సిలిండర్‌ను తేలికగా తాకడానికి ప్రయత్నించండి.

సిలిండర్ ఉపరితలం ఎక్కడైతే మీకు చల్లగా అనిపిస్తుందో అక్కడ ఇంకా ఎల్‌పిజి గ్యాస్ ఉంటుంది. ఎందుకంటే సిలిండర్ లోపల ఉన్న ద్రవరూప గ్యాస్ బయటి వేడిని గ్రహించి, ఆ ప్రాంతాన్ని చల్లబరుస్తుంది. అయితే గ్యాస్ బయటకు వెళ్ళిపోయిన చోట, సిలిండర్ బయటిభాగం త్వరగా వేడిగా అనిపిస్తాయి.

మీరు తడి గుడ్డ సహాయంతో..

వేడి నీటితో పాటు, తడి దూది గుడ్డ సహాయంతో కూడా ఎల్‌పిజి గ్యాస్ తరిగిపోవడాన్ని మీరు తనిఖీ చేయవచ్చు. ఉదాహరణకు..

ఎంత LGP గ్యాస్ అయిపోయిందో తెలుసుకోవడానికి ముందుగా ఒక తడి దూది గుడ్డను తీసుకోండి.

ఇప్పుడు ఈ తడి గుడ్డను గ్యాస్ సిలిండర్ చుట్టూ పై నుండి కిందికి చుట్టి, 1 నుండి 2 నిమిషాల పాటు అలానే వదిలేయండి.

1 నుండి 2 నిమిషాల తర్వాత సిలిండర్ నుండి వస్త్రాన్ని తీసివేయండి.

సిలిండర్‌లో పొడిగా కనిపించే భాగంలో గ్యాస్ అయిపోయి ఉంటుంది. ఎందుకంటే ఆ భాగం వేడిగా ఉంటుంది.

అదే సమయంలో మీకు ఏ భాగం తడిగా, చల్లగా అనిపిస్తుందో అది గ్యాస్‌తో నిండి ఉందని అర్థం చేసుకోండి.

ఈ రెండు చిట్కాలతో పాటు గ్యాస్ అయిపోతోందో లేదో తెలుసుకోవడానికి మీరు ూౌ+ సిలిండర్ బరువును కూడా తనిఖీ చేయవచ్చు. అంతేకాకుండా మంట నీలం రంగుకు బదులుగా లేత పసుపు, నారింజ లేదా ఎరుపు రంగులో కనిపిస్తే, దాని ద్వారా కూడా సిలిండర్‌లో గ్యాస్ అయిపోతోందో లేదో నిర్ధారించుకోవచ్చు

# రూ.2 లక్షల డౌన్ పేమెంట్ చెల్లించి టాటా నెక్సాన్ కొంటే EMI ఎంత ఉంటుంది?




మీ వడ్డీ రేటు, లోన్ ఆమోదం పూర్తిగా మీ జ×దీ×ూ స్కోర్‌పై ఆధారపడి ఉంటాయి. మీ క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉంటే, బ్యాంకులు మీకు 9% అంత తక్కువ వడ్డీ రేట్లకే కార్ లోన్‌లను అందించగలవు.. భారతదేశంలో టాటా మోటార్స్ వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయి. రాబోయే కాలంలో ఆటోమొబైల్ మార్కెట్‌లో టాటా వాహనాలపై క్రేజ్ మరింత పెరగవచ్చు. ఎందుకంటే ప్రజలు క్రమంగా టాటా వాహనాలపై నమ్మకం పెంచుకుంటున్నారు. ఇక భారతీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో సురక్షితమైన, దృఢమైన, ఫీచర్లతో కూడిన కాంపాక్ట్ ూఖఙని కొనాలంటే ముందుగా టాటా నెక్సాన్ పేరే వస్తుంది. 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌తో వస్తున్న ఈ కారు, దాని సెగ్మెంట్‌లో అత్యధికంగా అమ్ముడవుతున్న వాహనాల్లో ఒకటి. చాలా మంది ఈ వాహనాన్ని కొనాలనుకుంటారు. కానీ మొత్తం డబ్బును ఒకేసారి చెల్లించడం అందరి బడ్జెట్‌లో ఉండదు.

అయితే, మీరు ఈ పండుగ సీజన్‌లో లేదా రాబోయే రోజుల్లో మీ మొదటి ూఖఙగా టాటా నెక్సాన్ బేస్ వేరియంట్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటే ఈ వార్త మీ కోసమే. కేవలం రూ.2 లక్షల డౌన్ పేమెంట్‌తో మీరు ఈ అద్భుతమైన ూఖఙని ఇంటికి తీసుకురావచ్చు. అందుకే రూ.2 లక్షలు చెల్లించిన తర్వాత మీరు ఎంత బ్యాంక్ లోన్ చెల్లించాల్సి ఉంటుందో.. ప్రతి నెలా ఎంత జువీ× చెల్లించాలో తెలుసుకుందాం.

అద్భుతమైన టూర్ ప్యాకేజీ.. రూ. 3.46 లక్షలకే 10 రోజుల జపాన్ యాత్ర

అయితే, మీరు ఈ పండుగ సీజన్‌లో లేదా రాబోయే రోజుల్లో మీ మొదటి ూఖఙగా టాటా నెక్సాన్ బేస్ వేరియంట్‌ను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటే, ఈ వార్త మీ కోసమే. కేవలం ?2 లక్షల డౌన్ పేమెంట్‌తో మీరు ఈ అద్భుతమైన ూఖఙని ఇంటికి తీసుకురావచ్చు. కాబట్టి, ?2 లక్షలు చెల్లించిన తర్వాత మీరు ఎంత బ్యాంక్ లోన్ చెల్లించాల్సి ఉంటుందో మరియు ప్రతి నెలా ఎంత జువీ× చెల్లించాలో తెలుసుకుందాం.

బేస్ వేరియంట్ ధర

గమనించదగ్గ విషయం ఏమిటంటే టాటా నెక్సాన్ బేస్ వేరియంట్ అయిన స్మార్ట్ పెట్రోల్ ధర సుమారుగా రూ.7.37 లక్షల (ఎక్స్-షోరూమ్, ఇండియా) నుండి ప్రారంభమవుతుంది. అయితే, మీరు వాహనాన్ని షోరూమ్ నుండి బయటకు తీసుకువెళ్లినప్పుడు దానికి =ూ ఛార్జీలు, రోడ్ టాక్స్, వాహన బీమా, ఇతర ప్రభుత్వ పన్నులు ఉంటాయి.ఈ అవసరమైన ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో ఈ వాహనం ఆన్-రోడ్ ధర సుమారు రూ.8.28 లక్షలకు చేరుకుంటుంది. స్థానిక పన్నులు, బీమా పాలసీలను బట్టి వివిధ రాష్ట్రాలు, నగరాల్లో ఆన్-రోడ్ ధరలలో స్వల్ప వ్యత్యాసాలు ఉండవచ్చు.

7 సంవత్సరాల జువీ× గణితం:

ఇప్పుడు వాహన ఫైనాన్సింగ్, దాని లెక్కలను పరిశీలిస్తే.. మీరు బేస్ టాటా నెక్సాన్ స్మార్ట్ పెట్రోల్ మోడల్ కోసం మీ స్వంత జేబు నుండి రూ.2 లక్షల డౌన్ పేమెంట్ చేస్తే, మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. రూ.8.28 లక్షల ఆన్-రోడ్ ధర నుండి రూ.2 లక్షలు తీసివేసిన తర్వాత మీ మొత్తం రుణ మొత్తం సుమారుగా రూ.6,28,000 అవుతుంది.

మీరు ఏదైనా ప్రధాన జాతీయ లేదా ప్రైవేట్ బ్యాంకు నుండి 7 సంవత్సరాల కాలపరిమితికి 9% వార్షిక వడ్డీ రేటుతో కారు లోన్ తీసుకుంటే మీ నెలవారీ సుమారుగా రూ.10,111 ఉంటుంది. ఈ 7 సంవత్సరాల కాలపరిమితిలో మీరు బ్యాంకుకు మొత్తం సుమారుగా రూ.2.21 లక్షల వడ్డీని చెల్లిస్తారు.

5 సంవత్సరాల జువీ× గణితం

చాలా మంది కారు కొనుగోలుదారులు కారు త్వరగా రుణ రహితం కావడానికి, వడ్డీని తగ్గించుకోవడానికి, 7 సంవత్సరాల వంటి దీర్ఘకాలిక రుణానికి బదులుగా 5 సంవత్సరాల రుణాన్ని ఎంచుకుంటారు. మీరు అదే 9% వడ్డీ రేటుతో 5 సంవత్సరాల రుణాన్ని మరియు రూ.6.28 లక్షల రుణ మొత్తాన్ని ఎంచుకుంటే, మీకు అదే రుణ మొత్తం లభిస్తుంది.

అందుకే మీ నెలవారీ జువీ× సుమారుగా రూ.13,036కి స్వల్పంగా పెరుగుతుంది. అయితే, 5 సంవత్సరాల ఆప్షన్‌ను ఎంచుకోవడంలో ఉన్న ఒక ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, మీరు బ్యాంకుకు గణనీయంగా తక్కువ వడ్డీ చెల్లిస్తారు. 5 సంవత్సరాలలో మీ మొత్తం వడ్డీ సుమారుగా రూ.1.54 లక్షలు మాత్రమే ఉంటుంది. దీనివల్ల మీకు నేరుగా వేల రూపాయలు ఆదా అవుతాయి. అంతేకాకుండా, మీ వడ్డీ రేటు, లోన్ ఆమోదం పూర్తిగా మీ జ×దీ×ూ స్కోర్‌పై ఆధారపడి ఉంటాయి. మీ క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉంటే, బ్యాంకులు మీకు 9% అంత తక్కువ వడ్డీ రేట్లకే కార్ లోన్‌లను అందించగలవు. దీనివల్ల మీ నెలవారీ జువీ× మరింత తగ్గుతుంది. అందువల్ల కారు బుక్ చేసే ముందు రెండు లేదా మూడు వేర్వేరు బ్యాంకుల లోన్ పథకాలను, ప్రాసెసింగ్ ఫీజులను తప్పకుండా పోల్చి చూసుకోండి.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815